




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 20 సెప్టెంబర్ 2025


### జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల

# రోడ్డు పరిస్థితి ఏంటి ?

**కుల్చారం మేజర్ న్యూస్.......**

మండల కేంద్రమైన కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అపూర్వ చరిత్ర కలిగి ఉన్నది పాఠశాల ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు గడుస్తున్న 150 మీటర్ల సిసి రోడ్డు ఎవరు వేయలేకపోతున్నారు గడచిన 40 సంవత్సరాలు





మిగతా 2 లో..

# టీచర్ కాలనీ మైత్రి నగర్ రోడ్ దారుణ స్థితి

**వర్షాలు పడితే నీటి గుంతల్లోనే వాహనదారుల ప్రమాదాల పాలవుతున్న కాలనీ వాసులు**

**“జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి”**

**కాలనీవాసుల విజ్ఞప్తి**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ శివారు మొట్టమొదటి వెంచర్ టీచర్ కాలనీ రహదారి తీవ్రంగా దెబ్బతింది. జిల్లా కేంద్రానికి కూతవేటు



# యూరియా కోసం తప్పని తిప్పలు



మిగతా 2 లో..

**పోలీసుల పర్యవేక్షణలో యూరియా పంపిణీ.**

**రామాయంపేట మేజర్ న్యూస్ :**

రైతులు యూరియా కోసం పడిగాపులుకాస్తున్న విషయం విధితమే.. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో నిన్న రాత్రి నుండి రైతులు యూరియా కోసం రైతు వేదిక వద్ద పడిగాలులు కాస్తున్నారు. శుక్రవారం ఉదయం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ఆధ్వర్యంలో యూరియా

# డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులు జప్తు

**మాధురి, అదనపు కలెక్టర్.**

**సిఎంఆర్ పూర్తి చేయని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం అమలు.**

**డిప్యూటీ తహసిల్దార్లు, రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష.**




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

ఖరీఫ్ 2024-25 రబీ సీజన్ సిఎంఆర్ పూర్తి

మిగతా 2 లో..

### సంక్షేమ వసతి గృహాలలో మౌలిక

# సదుపాయాల కల్పన

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మేజర్ న్యూస్ చేగుంట**

జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలలో,ఆశ్రమ పాఠశాల లలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన చేగుంటలోని బీసీ, ఎస్సీ వసతి గృహాలను పరిశీలించారు. మండల ప్రాంగణంలో గల బిసి వసతిగృహం పైకప్పులు భారీ వర్షాలకు కురిసే ఆస్కారం ఉందని తెలుసుకొని,వసతిగృహం మొత్తం కలియతిరిగి పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులు చక్కగా చదువుకొని వృద్ధిలోకి వచ్చే విధంగా అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. నాణ్యమైన భోజనాన్ని తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులు, ఆశ్రమ పాఠశాలలలో ఉండే విద్యార్థులు పాఠశాలలో బోధించే సబ్జెక్టు వారిగా బోధనల ప్రకారం వాయిదాలు వేయకుండా,ఎప్పటికప్పుడు చదువుకొని ప్రభుత్వానికి,తల్లిదండ్రులకు మంచి



మిగతా 2 లో..

# డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులు జప్తు



(మొదటి పేజీ తరువాయి..)

చేయని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం అమలు.

పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్లు, రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించడం జరిగింది.జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను అమలుచేసి ఆస్తులు జప్తు చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో ఖరీఫ్ 2024-25 %ంట% 2024-25 రబీ సీజన్లకు సంబంధించి సీఎంఆర్ (కస్టమ్ బిల్లింగ్ రైస్) సరఫరాలపై పౌరసరఫరాల శాఖ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్ లు,రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడారు. జిల్లాలో సీఎంఆర్ అందించడంలో విఫలమైన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ను కఠినంగా అమలు చేయాలని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్లకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు . ఇప్పటివరకు డిఫాల్ట్ మిల్లర్ల పై తీసుకున్న చర్యలు వాటికి సంబంధించిన బకాయిల మొత్తం ఇప్పటికీ రికవరీ చేసిన వివరాలను ఒక్కో మిల్లు వారిగా అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తులను జప్తు చేయడంతో పాటు అవసరమైతే వాటిని వేలం చేసి సీఎంఆర్ ధాన్యం నిధులు రాబట్టేలా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎంఆర్ నిధులు పూర్తిస్థాయిలో రికవరీ కావడం తప్పనిసరి అని ఈ ప్రక్రియలో ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. ఇకపై ప్రతి వారం ప్రతి డిప్యూటీ తహసిల్దార్ తమ పరిధిలోని రైసుమిల్లర్ల నుండి సీఎంఆర్ రికవరీ పై సమీక్ష నిర్వహించి ప్రగతి నివేదికను అందజేయాలని ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్ 2025 – 26 కు సంబంధించి రైస్ మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సమయానికి సీఎంఆర్ డెలివరీలో పూర్తిచేసి ప్రభుత్వ నిధులను రక్షించే విధంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , డి సి ఎస్ ఓ బాలసరోజ , పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దారులు జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల కల్పన

(మొదటి పేజీ తరువాయి..)



పేరు తేవాలని విద్యార్థులకు తెలిపారు. వసతి గృహాలకు అవసరమైన సదుపాయాల గురించిన వివరాలను సంబంధిత అధికారులు వెంటనే తయారుచేసి పంపించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని వశతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలపై అధికారుల సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్య అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాలలలో సైతం ఆల్లాదకరమైన వాతావరణాన్ని కల్పించ చేందుకు అవసరమైన చర్యలు చేపడతా మన్నారు. ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ లు విద్యార్థుల పట్ల తగు జాగరుకతతో వ్యవహరించి, నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ఉపాధ్యాయులను కార్యోన్ముఖులను చేయాలన్నారు. ప్రత్యేకంగా బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు విద్య,క్రీడా రంగాలలో ప్రావీణ్యత సంపాదించే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత వార్డెన్లు, అధికారులు పాల్గొన్నారు.

# విధి వక్రీకరించి...మంజునాథ్ కుటుంబం రోడ్డున పడడం బాధాకరం



గజ్వేల్, మేజర్ న్యూస్ :

విధి వక్రీకరించి "మంజునాథ్" కుటుంబం రోడ్డున పడడం దురదృష్టకరమని, అత్యంత బాధాకరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వర్గల్ మండలం గౌరారం గ్రామంలో మృతి చెందిన మంజునాథ్ సంతానం నైనిక, అక్షయ్ లను శు క్రవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే చిన్నారుల దీనస్థితిని కలెక్టర్ దృష్టికి తెచ్చి విద్యాబుద్ధులు చెప్పించేందుకు దృష్టి పెడతానని హామీ ఇచ్చారు. కాగా గ్రామానికి బ్రతుకుతెరువు నిమిత్తం వచ్చిన మంజునాథ్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమై అనారోగ్యం బారిన పడి మృతి చెందగా, అప్పుల పాలైన భారతమ్మ, కవిత ఆత్మహత్య చేసుకోవడం తమను తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి దుస్థితి ఎవరికి రావద్దని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మంజునాథ్ తండ్రి కూడా మృతి చెందినట్లు తెలుస్తుండగా, ఆ ఇద్దరు చిన్నారుల్లో అనాధలనే భావన లేకుండా ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అంతేకాకుండా మానవతావాదులు ముందుకు వచ్చి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తరఫున రూ 36 వేల ఆర్థిక సహాయం అందించగా, భవిష్యత్తులో చిన్నారులకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, గౌరారాం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహా గౌడ్, ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు బోర్ర నర్సింలు, కాంగ్రెస్ నేతలు తాళ్ళ భాను గౌడ్, కరుణాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, మహేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల రోడ్డు పరిస్థితి ఏంటి :

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థి విద్యార్థినీలు వేలకు చదువులు కొనసాగించి ఉన్నత శిఖరాలు అవరోధించారు విద్యా వ్యాపారంలో ఉన్నత చదువులు చదివి కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారు ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అమెరికా ఆస్ట్రేలియా లండన్ వివిధ దేశాల్లో ఉన్నత శిఖరాల్లో ఉన్నారు మండల కేంద్రమైన కొల్చారం లో ఉన్న కెనరా బ్యాంక్ రోడ్డు నుండి 150 మీటర్ల దూరంలో ఉంటుంది పాఠశాల చినుకు పడితే అంతా బురదమయం అధికారులు పాలకులు ఈ చిన్న రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదు ప్రజా ప్రతినిధులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు తరతరాల చరిత్ర కలిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకోవాలంటే విద్యార్థుల సౌకర్యం కోసం సిసి రోడ్డును ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుకుంటున్నారు ప్రస్తుతం స్కూల్ కాంప్లెక్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు బాలికల బాలుర అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రాథమిక పాఠశాల దాదాపు 1000 మంది విద్యార్థులు ఈ దారి ఉందని వెళ్తూ పోతూ వస్తూ ఉంటారు ఈ చిన్న పనికి ఎప్పుడు మోక్షం కలుగుతుందోనని పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులతో పాటు ఇప్పుడు చదువుకున్న కొనసాగిస్తున్న విద్యార్థులు సైతం నిరుత్సాహంగా చూస్తున్నారు.

# టీచర్ కాలనీ మైత్రి నగర్ రోడ్ దారుణ స్థితి

(మొదటి పేజీ తరువాయి..)

దూరంలో ఉన్న ఈ రోడ్, పక్కనే ఉన్న మైత్రి నగర్‌తో కలిపే సుమారు 2 కిలోమీటర్ల మార్గం పూర్తిగా పాడైపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి వర్షాలు పడినప్పుడల్లా గుంతల్లో నీరు నిలిచి, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలామంది వాహన దారులు జారి గాయపడ్డ సంఘటనలు జరిగాయిప్రతి ఎన్నికల ముందు రోడ్డును బాగు చేస్తామని హామీలు ఇస్తారు కానీ అమలు మాత్రం లేదు "ఇది జిల్లా కేంద్రానికి దగ్గర్లో ఉన్న రోడ్. ఇంత దారుణంగా ఉండటం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం" రహదారి సమస్య గత పాలకుల నిర్లక్ష్యమా? లేక వెంచర్ ఏర్పాటు చేసిన నిర్వాహకుల నిర్లక్షమా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కాలనీ వాసులు కలెక్టర్ కు విజ్ఞప్తి యుద్ధ ప్రాతిపదికన రహదారికి మరమ్మతులు చేయించి రాకపోకలకు శాశ్వత పరిష్కారం చూపాలి" అని విజ్ఞప్తి చేస్తున్నారు.

# యూరియా కోసం తప్పని తిప్పలు



(మొదటి పేజీ తరువాయి..)

పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. యూరియా పంపిణీలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ రాజేష్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. రైతులకు టోకెన్లు జారీ చేసి క్యూ పద్ధతిలో యూరియా బస్తాలను పంపిణీ చేస్తున్నారు.

# జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్) గా సి.హెచ్. రఘునందన్ రావు

సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్) గా సి.హెచ్. రఘునందన్ రావు . శుక్రవారం నాడు భాధ్యతలు స్వీకరించిన అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ ని కలిసి



పుష్పగుచ్చం అందజేశారు. రఘునందన్ రావు 1995 బ్యాచ్ ఎస్ఐ. గతంలో తెలంగాణ పోలీస్ అకాడమీలో డిఎస్పీగా విధులు నిర్వహించారు. ఇటీవల అదనపు ఎస్పీ గా పదోన్నతి పొంది, సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) గా బదిలీపై వచ్చి, భాధ్యతలు స్వీకరించారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ నుండి రైతు భరోసా వరకు

# పథకాలు చరిత్ర సృష్టిస్తున్నాయి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి ప్రజల కోసం అమలు చేసే సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రత్యేక గుర్తింపును సాధిస్తాయని మాజీ ఎంపీపీ పట్లోళ్ల మనోజ్ రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ నాటి స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు వ్యవసాయ ఉచిత కరెంట్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు రుణ మాఫీ వంటి పథకాలు చరిత్ర సృష్టించాయని గుర్తు చేశారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న రెండు లక్షల వరకు ఒకే విడత రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని వివరించారు. రేషన్ కార్డు పొందని అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, వారికి కూడా ఈ నెల నుండే సన్న బియ్యం అందజేయడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు."కాంగ్రెస్ ప్రారంభించిన ప్రతి పథకం పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. అభివృద్ధి అయినా సంక్షేమం అయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేది కాంగ్రెస్ పాలనలోనే" అని మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి స్పష్టం చేశారు.

## గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై అధ్యయనం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం తోగర్పల్లి గ్రామ పంచాయతీని మహారాష్ట్ర సోలాపూర్ జిల్లా నుండి వచ్చిన 11 మంది అధికారుల బృందం శుక్రవారం సందర్శించింది.గ్రామంలో పర్యటనఅధికారుల బృందం ముందుగా గ్రామంలోని డంప్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, నర్సరీలను పరిశీలించింది. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోకి వెళ్లి ఎంపీడీఓ, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమయ్యారు.అభివృద్ధి పనుల పరిశీలన కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన సి.సి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ . బాలరాజ్, ఏపీడీ పూజ, ప్లాంటేషన్ మేనేజర్ మణి కుమార్, ఎంపీడీఓ వేణుగోపాల్, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరసమ్మ. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి. పి ఆర్ ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి హౌసింగ్, ఉపాధి హామీ అదనపు ప్రోగ్రాం అధికారి వీరప్ప. టి ఏ శ్రీనివాస్. పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తన జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలో తన సన్నిహితులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుట్టినరోజును పురస్కరించుకొని వివిధ మధ్య మాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలి అని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## సింగూర్ ప్రాజెక్ట్ ఏడుగేట్ల ద్వారా నీటి విడుదల

**పుల్కల్ మేజర్ న్యూస్**

సింగూర్ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల ప్రాజెక్టులోకి శుక్రవారం రోజు 57237 వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండడంతో దిగువకు ఏడు గేట్ల ద్వారా 59037 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు నిలువ సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా ప్రస్తుతం 17.199 టీఎంసీలు నిల్వ ఉన్నదని మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువులు గొర్ల కాపరులు మరియు చేపల వేటకు పోయేవారు నది పరివాహ ప్రాంతంలోకి వెళ్ళకూడదు అని సింగూర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్ తెలిపారు.



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన..... సీఎం

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజాసేవలో నిమగ్నం అవుతూ అభివృద్ధికి పాటుపడటంలో ఆ భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఎప్పుడు ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజల కోరికలు నెరవేరుస్తున్న పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మరోసారి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కబడ్డీ,వాలీబాల్ పోటీల్లో జోనల్ స్థాయికి కుకునూరుపల్లి విద్యార్థులు......




**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో నిర్వహించిన అండర్ 14 బాలికల విభాగంలో కబడ్డీ,వాలీబాల్ పోటీల్లో జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో గెలుపొంది జోనల్ స్థాయికి ఎంపికైనట్టు ఎంఈఓ బచ్చలి సత్తయ్య,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ క్యాతం రాజ్ కుమార్ తెలిపారు.కుకునూర్ పల్లి లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినిలను ఉపాధ్యాయ బృందం ,అమ్మ ఆదర్శకమిటీ చైర్ పర్సన్ నవనీత, పి ఎన్ ఆర్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్,మాజీ ఎస్ ఎం సి చైర్మెన్ మల్లం ఐలయ్య తదితరులు అభినందించారు.

## ఘనంగా జియాన్ చెస్ట్ కేర్ మొదటి వార్షికోత్సవ వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డిలో శుక్రవారం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న జియాన్ చెస్ట్ కేర్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హాస్పిటల్ ఎండి డాక్టర్ సువర్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు చాతి నొప్పి గురక ఆస్తమా అలర్జీ, క్షయ విషజ్వరాలు వీటన్నిటికీ తమ దగ్గర చికిత్స అందించడం జరుగుతుందని రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని డాక్టర్ చెప్పారు.



## సెప్టెంబర్ 29 న బతుకమ్మ, అక్టోబర్ 2 న దసరా,జమ్మి పూజ,రావణదహన కండ కార్యక్రమం.



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం డివిజన్ మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ,ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్,గ్రామ పురోహితులు బాలకృష్ణ పంతులు మరియు వారి సభ్యులు ఏర్పాటు చేసిన బతుకమ్మ,దసరా,జమ్మి పూజ,రవాణాదహనకండ కొరకు తేదీలను ఖరారు చెయ్యడానికి గ్రామ పెద్దలు,అన్ని కులస్తుల పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి,అందరి సమక్షంలో,అందరి అంగీకారంతో సెప్టెంబర్ 29 న బతుకమ్మ సాయంత్రం 05:30 గంటలకు, అక్టోబర్ 2 న దసరా,జమ్మి పూజ సాయంత్రం 05:35 నిమిషాలకు,రావణదహన కండ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,అన్ని సంఘాల కులస్థులు.



# విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసేది ఉపాధ్యాయుడు..




**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్**

ఊపిరి ఉన్నంతవరకు విద్యార్థి సర్వతోముఖాభి వృద్ధికి కృషి చేసేది ఉపాధ్యాయుడని కుకునూర్ పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో మండల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలో పనిచేస్తున్న సుమారు వంద మంది ఉపాధ్యాయులందరికి మాజీ ఎస్ ఎం సి చైర్మన్ మల్లం ఐలయ్య,పి ఎన్ ఆర్ ట్రస్ట్ ఛైర్మెన్ పోల్కం పల్లి నరేందర్ సహకారంతో సన్మానంచేసి మెమొంటోను అందచేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంఇఓ సత్తయ్య,మల్లం ఐలయ్య,నరేందర్ లు మాట్లాడుతూ బాల్య దశ నుంచే క్రమశిక్షణ సంస్కారం అందచేస్తూ దేశానికి మంచి పౌరులుగా తీర్చి దిద్దేది ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు.మండలంలో ఉన్న ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధిదో ,అంకిత భావంతో పనిచేస్తూ పేద పిల్లలకు విద్యాబుద్ధులు అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.దృఢ సంకల్పంతో చేస్తున్న కృషి చేస్తూ మండలాన్ని ఆదర్శంగా తయారు చేద్దామని పిలుపునిచ్చారు.మండలంలో ఉపద్యాయులందరి కృషి వల్లనే మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. అదేస్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. మండలాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచడానికి కృషిచేయాలన్నారు.కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,అజీమోద్దీన్,రాజు,నరేష్ ,వేద పాఠశాల కరస్పాండెంట్ సంతోష్,సీఆర్ పి. సంతోష్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా షఫీ ఎన్నిక.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని సలకాపూర్ గ్రామానికి చెందిన ఎండి షఫీ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కార్మిక కర్షక భవనంలో జరిగిన రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాలుగవ జిల్లా మహాసభ జరిగినట్లు తెలిపారు. ఈ మహాసభలో తనను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా తమను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి శాయశక్తుల తమ వంతు కృషి చేస్తానని అన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఆర్వీఎం హాస్పిటల్ వారి సౌజన్యంతో ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్వీఎం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ వైద్య శిబిరంలో బీపీ,షుగర్, థైరాయిడ్, ఇలాంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించడం జరిగిందని తెలిపారు.ఈ వైద్య శిబిరానికి కృషి చేసిన నిజాంపేట ప్రెస్ క్లబ్ టీం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎం హాస్పిటల్ డాక్టర్లు గ్రీష్మిక, తేజస్విని,భూమిక,గీతాంజలి, ప్రముఖ సంఘ సేవకులు గట్టు ప్రశాంత్, జర్నలిస్ట్ సభ్యులు బండారి చంద్రయ్య,సంజీవ్, చంద్రకాంత్ గౌడ్, భైరవరెడ్డి, బండారి సిద్ధ రాములు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కోమ్మట బాబు,వినోద్ నాయక్, ఎల్లంయాదవ్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ నాయిని లక్ష్మణ్,బట్ట మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జడ్పీ సీఈవో ఎల్లయ్య



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం జడ్పీ సీఈఓ ఎల్లయ్య సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు వరంలాంటిదన్నారు. సొంత స్థలంలో ఇంటిని కట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని విడుతల వారీగా రూ.5 లక్షల సాయం పొందాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం...

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం మండల విద్యాధికారి వెంకటేశం పూల మాలలు శాలువాలు మేమెంటు లతో సన్మానించారు.. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు.. ఎం.ఆర్.సి సిబ్బందికి ఎంఈఓ వెంకటేశం సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు.. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



## నగరం లో “మా”కే నామ్ పర్ ఏక్ పెడ్ కార్యక్రమము..



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో శుక్రవారం మండల ఎంపిడిఓ రాజిరెడ్డి నగరం గ్రామంలో గల ఎంపీపీఎస్ స్కూల్ లో “మా”కే నామ్ పర్ ఏక్ పెడ్ (తల్లి పేరు మీద ఒక మొక్క) కార్యక్రమము లో పాల్గొని మొక్కలు నాటారు.అలాగే గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించారు, అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశము ఏర్పాటు చేసుకుని త్వరగా ఇండ్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,హౌసింగ్ ఏఈ సంధ్య,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు వెంకటేష్, కల్పన, స్రవంతి, గోపి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ లో గ్రామసభ

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి ప్రేమ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామంలో చేసిన పనులు,వాటి వివరాలను చదివి వినిపించారు.ప్రభుత్వ నిధులు సకాలంలో రాకపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతోందని పేర్కొన్నారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న పనులను త్వరలోనే పూర్తిచేస్తామని గ్రామ కార్యదర్శి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కైలాస్,దయాకర్, మధుసూదన్ రెడ్డి,రాజేందర్, సిద్ధ రాములు, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విజయరామరాజు సేవలు చిరస్మరణీయం



## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట తాజా మాజీ జెడ్పీటిసి దివంగత విజయరామరాజు చేసిన సేవలు చిరస్మరణీయమని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ లో శుక్రవారం దివంగత మాజీ జెడ్పీటిసి విజయరామరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కోసం విజయరామరాజు ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు.. తెలంగాణ ఉద్యమ సమయంలో పెద్ద శంకరంపేట మండలంలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టారన్నారు.. గ్రామీణ స్థాయి నుండి పెద్ద శంకరంపేట మండలంలో బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేశాడని ఆయన చేసిన సేవలు గురించి గుర్తుచేసుకున్నారు.. విజయరామరాజు మృతి బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. మాజీ ఎంపీటీసీలు దత్తు దామోదర్.. నాయకులు శంకర్ గౌడ్ రవీందర్ అశోక్ అంజయ్య లక్ష్మయ్య. భూత్కూరి లింగయ్య .. శంకరయ్య తదితరులు పాల్గొన్నారు..

# సైబర్ క్రైమ్ పై అవగాహన పెంచాలి

**కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు జరపాలి.**

**అనుమానిత వాహనాలపై నిఘా పెంచాలి.**

**వ్యక్తిగత సమస్యలు ఉంటే.. నేరుగా తెలపండి!**

**జిల్లా ఎస్పీ. శ్రీనివాసరావు**







**రామాయంపేట మేజర్ న్యూస్ నిజాంపేట:**

ఆధునిక పరిజ్ఞానం పెరిగిన కొలది సైబర్ నేరగాళ్ళు ప్రజలను మభ్యపెట్టి, మాయ చేసి మోసం చేస్తున్నారని సైబర్ నేరాల పై గ్రామాల్లో అవగాహన పెంచాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్ ను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ లో రికార్డు అవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ చుట్టూ పరిసరాల, పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. కేసులలో నాణ్యమైన దర్యాప్తు జరపాలని, స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్లో నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సైబర్ నేరాల నివారణకు పాఠశాలలు, కళాశాలలో, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 100 కాల్ కు తక్షణమే స్పందించాలనీ సూచించడం జరిగిందన్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా అనుమానిత వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పోలీస్ సిబ్బందికి ఏమైనా వ్యక్తిగత సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకట్ రాజాగౌడ్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్సై రాజేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సదాశివపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేటలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో స్వస్త్ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు జరుగుతుందని హాస్పటల్ సూపరిండెంట్ విజయ్ శంకర్ తెలిపారు. హాస్పిటల్లో మహిళలకు ప్రత్యేకంగా జాట్ పేషెంట్ విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా మహిళలకు రక్తహీనత, నెలసరి సమస్యలు, కంటి పరీక్షలు మొదలగు అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## శ్రీ సరస్వతీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలో ప్రజల ఆరోగ్యాభివృద్ధి దృష్ట్యా ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు సూర్య మెడికల్ సౌజన్యంతో, శ్రీ సరస్వతీ సేవా సమితి ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ సరస్వతీ సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షులు సూర్య మెడికల్ యాజమాని బొడ్డు శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ హాస్పిటల్ కు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సూచనలు అందించనున్నారు. రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి పరీక్షలు వంటి విభాగాలపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపనున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయబడతాయన్నారు. తేదీ 20 శనివారం రోజు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు తూప్రాన్‌లోని శ్రీ మహంకాళి దేవాలయం ప్రాంగణంలో ఈ శిబిరం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతూ, ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీలో పరిధిలోనీ గురుకుల పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దసరా సెలవుల నేపథ్యంలో ముందుగానే ఈ వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మను సుందరంగా అలంకరించి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆటపాటలతో బతుకమ్మ ఆడుతూ తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించారు. తర్వాత బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు విద్యార్థుల్లో సమైక్యత, పరస్పర సహకారం, మానసిక వికాసాన్ని పెంపొందించడంలో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ముగిసిన పోషణ్ బి, పడాయి బి శిక్షణ

**జిన్నారం మేజర్ న్యూస్:**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పోషణ్ బి పడాయి బి కార్యక్రమంపై గత మూడు రోజులుగా పటాన్చెరువు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో నిర్వహించిన ఆన్లైన్ శిక్షణ కార్యక్రమం ముగిసింది. జిన్నారం, గుమ్మడిదల సెక్టార్లతోపాటు, బొల్లారం సెక్టార్ కి సంబంధించి 19 మంది అంగన్వాడీ టీచర్లకు సర్టిఫికెట్లు అందుకున్నారని సిడిపిఓ జయరాం నాయక్, సూపర్వైజర్ మీరాబాయిలు పేర్కొన్నారు. పోషణ్ బి పడాయి బి కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేయాలని అంగన్వాడి టీచర్లకు వారు సూచించారు.



# మోడల్ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండలం మోర్గి గ్రామ పరిధిలోని మోడల్ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను చూసి శుక్రవారం నా,ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డిమోడల్ హాస్టల్ విద్యార్థుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఈ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల నుండి మాడల్ హాస్టల్లో సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇటీవల కాలంలో ఫుడ్ పాయిజన్ కాగా ఇప్పుడు వారికి వాటర్ మరియు డ్రింకింగ్ వాటర్ సమస్య ఉందని తెలుసుకొని వారితో మాట్లాడారు అనంతరం హాస్టల్ వార్డెన్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తో మాట్లాడుతూ హాస్టల్లో నీటి సమస్య ఉంది అని అధికారులకు చెప్పిన వారు పట్టించుకోవడంలేదని మేము గ్రామపంచాయతీ నుండి ట్యాంకర్ పెట్టుకుంటే ఈ ప్రభుత్వం ట్యాంకర్ కు డబ్బులు వసూలు చేస్తుంది అని మాజీ ఎమ్మెల్యే కి వివరించారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ మోడల్ స్కూల్ శాంక్షన్ చేయించాలని దాంతో పాటు హాస్టల్ కూడా శాంక్షన్ చేయించాలని ఈరోజు ఈ హాస్టల్లో మౌలిక సదుపాయాలు లేక పోవడానికి కారణం ఎంపీ మరియు ఎమ్మెల్యే ప్రభుత్వమే కారణమని తెలిపారు వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను మరియు వాటర్ సమస్యను పరిష్కారం చేయాలని లేని పక్షంలో విద్యార్థుల కొరకు మేము పోరాటం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ కల్హేర్ జడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ ఎంపీటీసీ నందు పటేల్ నాయకులు భీమన్న, సూర్య ప్రకాష్ రెడ్డి, పున్లిక్, శాంతప్ప తదితరులు పాల్గొన్నారు

# నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి ,భూమి పూజ.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని దుద్యాల గ్రామంలో శుక్రవారం నాడు నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించినారు. గ్రామంలో రెండు అంగన్వాడి సెంటరులు ఉన్నాయి .ఒక సెంటరుకుభవనము కలదు. రెండవ సెంటరు కుభవనము లేనందున, గ్రామ ప్రజలు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి దృష్టికి తీసుకుపోగా ,తాను స్పందించి, ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రింద రూపాయలు 12 లక్షలు మంజూరు చేసినారు. భవన నిర్మాణం చేయడానికి, కృషిచేసిన మంత్రి దామోదర రాజనర్సింహకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, మాజీ రేగోడు ఎంపీపీ పత్రి విఠల్, ఎంపీడీవో అంజయ్య, ఎంఈఓ రంజిత్ కుమార్ ,ఎఈ కృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఎం విటల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల విద్యాఅదికారిగ,ఎన్ రంజిత్ కుమార్ ,చార్జి స్వీకరణ.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**



మండల కేంద్రం విద్యాధికారిగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన గోవింద్ రెడ్డి ఉద్యోగ విరమణ పొందినారు. ఆ స్థానంలో వట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎన్ రంజిత్ కుమార్ విద్యాధికారిగా నియమించబడినారు .గురువారం చార్జి స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ గోవింద్ రెడ్డి, నూతన ఎంఈఓ రంజిత్ కుమార్, అధ్యాపకులు రాములు, విట్టల్ మొదలగు వారు పాల్గొన్నారు

# కోర్టు ముందు సంకెళ్లు వేసుకొని నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి చేపట్టిన న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని నిరసన దీక్ష చేయడం జరిగింది. దానిని సాయంత్రం పోలీసులు భగ్నం చేయడంతో నిన్న సంగారెడ్డి న్యాయవాదులందరూ రోడ్లపై నిరసన తెలియజేయడం జరిగింది. కాగా నాంపల్లి మరియు నగర్ కర్నూల్ లో న్యాయవాదులపై జరిగిన దాడికి నిరసనగా సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులందరూ కోర్టు విధులు బహిష్కరించి సంకెళ్లతో చేతులు బంధించుకొని కోర్టు ముందు ధర్నా చేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదులు రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం స్పందించి న్యాయవాదులు రక్షణ చట్టం తీసుకొచ్చేవరకు ఈ ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు మల్లేశం, శ్రీకాంత్, శ్రీనివాస్, మంజుల రెడ్డి, బుచ్చయ్య, సుభాష్ చందర్, నరసింహ, మాణిక్ రెడ్డి, రాములు, దత్తాత్రి, భాస్కర్ వీరితోపాటు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు



# అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్ట్.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 25న తలపెట్టిన చలో సచివాలయం నేపథ్యంలో శుక్రవారం ఉదయం మద్దూరు మండలంలోని పలువురు అంగన్వాడీ టీచర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పిపి విద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని విద్యాబోధన బాధ్యత అంగన్వాడీ టీచర్లకు అప్పజెప్పాలని అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దుచేసి ఒకే ఆన్లైన్ యాప్ ను అమలు చేయడంతో పాటు 5జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ను అందించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన విధంగా అంగన్వాడీ టీచర్లకు 18 వేల వేతనం పిఎఫ్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని

# జీడిపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ బీజేపీ నాయకులు



**తూప్రాన్ : మేజర్ న్యూస్**

మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం సేవా కార్యక్రమంలో భాగంగా జీడిపల్లి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సేవాపక్షం జిల్లా కన్వీనర్ నత్తి మల్లేష్ ముదిరాజ్ , మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ , సేవా పక్షం మండల కన్వీనర్ కొల్తూరి నరేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి, మండల ప్రధాన కార్యదర్శి కరాట మల్లేష్ ముదిరాజు, మండల ఉపాధ్యక్షులు చాకలి మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మురళి ,మండల నాయకులు మామిండ్ల ప్రణయ్, లింగం రమేష్, నరేష్ ముదిరాజ్, మ్యాదారబోయిన ప్రవీణ్, బుల్లెబోయిన గణేష్,నాగు ముదిరాజ్, నర్సు గారి స్వామి,రజనీకాంత్, కర్రే కనకరాజు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు,



# సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి

# మినహాయింపు ఇవ్వాలి

## పిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మణయ్య

**అందోల్ మేజర్ న్యూస్:**

ఉద్యోగ విరమణకు ఐదేళ్ళకు మించి సర్వీసు ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్ళలో తప్పనిసరిగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్ కావాలని జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మణయ్య అన్నారు. సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1వ తేదీన ఇచ్చిన తీర్పు 2010 కి ముందు దేశవ్యాప్తంగా నియామకమైన 25 లక్షల మంది టీచర్లపై ప్రభావం చూపుతుందని, 20, 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడేందుకు తీర్పును పునః సమీక్షించాలని కోరుతూ వెంటనే తెలంగాణ ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేసి ఉపాధ్యాయులకు అండగా నిలవాలని పిఆర్ టియు టియస్ సంఘ పక్షాన కోరుతున్నాం. ఆగష్టు 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ ను తప్పనిసరి చేస్తూ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23 లో స్పష్టత ఇచ్చే విధంగా చట్టాన్ని సవరించాలని గత 15 సంవత్సరాలుగా ఎన్సీటిఈ, మరియు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా హక్కు చట్టం అమలుకు పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అవసరమని చెప్పలేదని పైగా 2010 కి ముందు నియామకమైన వారికి టెట్ మినహాయింపు ఇచ్చినట్లు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయని అందుకే సీనియర్ టీచర్లు ఇప్పటివరకు టెట్ పాస్ కావాలనే ఆలోచన చేయలేదని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశంలోని ఉపాధ్యాయులందరకు ఆందోళన కలిగించే విధంగా ఉన్నందున సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హతా పరీక్ష నుండి పూర్తి మినహాయింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.



# ఇసుక ట్రాక్టర్లు సీజ్




**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని నాగ్సాన్ పల్లి గ్రామ శివారు నుంచి గురువారం రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ట్రాక్టర్ లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# మండల విద్యాఅదికారిగ,ఎన్ రంజిత్ కుమార్ ,చార్జి స్వీకరణ.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**



మండల కేంద్రం విద్యాధికారిగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన గోవింద్ రెడ్డి ఉద్యోగ విరమణ పొందినారు. ఆ స్థానంలో వట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎన్ రంజిత్ కుమార్ విద్యాధికారిగా నియమించబడినారు .గురువారం చార్జి స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ గోవింద్ రెడ్డి, నూతన ఎంఈఓ రంజిత్ కుమార్, అధ్యాపకులు రాములు, విట్టల్ మొదలగు వారు పాల్గొన్నారు

# సదాశివపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేటలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో స్వస్త్ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు జరుగుతుందని హాస్పటల్ సూపరిండెంట్ విజయ్ శంకర్ తెలిపారు. హాస్పిటల్లో మహిళలకు ప్రత్యేకంగా జాట్ పేషెంట్ విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా మహిళలకు రక్తహీనత, నెలసరి సమస్యలు, కంటి పరీక్షలు మొదలగు అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## ఆయా సెక్షన్ల అధికారులతో ప్రత్యేక

# అధికారి వీరేందర్ సమీక్షా సమావేశం

**అభివృద్ధి పనుల పై చర్చ**

**మున్సిపాలిటీకి 74 లక్షల రూపాయల నిధులు మంజూరు**

**స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక అధికారి**



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి వీరేందర్ అధికారుల సిబ్బందితో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పన్ను వసూళ్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ మున్సిపల్ శాఖ అభినందించినట్లు పేర్కొన్నారు. అభినందనలే కాకుండా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా 74 లక్షల రూపాయల గ్రాండ్ మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు ఆయా సెక్షన్ల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఇంటి పన్నులు కొత్త అసెస్మెంట్ లు, భువన్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న పూర్తయిన పనుల వివరాలు టౌన్ ప్లానింగ్ ఎల్ఆర్ఎస్ ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ద్వారా పనిచేస్తున్న సిబ్బంది, గైర్హాజరీ పై ఆరా, ఖాళీలు భర్తీ, వాటి అనుమతుల చర్యలు, అకౌంట్స్ సంబంధిత అంశాలు, హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ త్రాగునీటి సరఫరా కనెక్షన్ల వివరాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అధికారులు సిబ్బంది మున్సిపాలిటీ డెవలప్మెంట్ కు అన్ని విధాల కృషి చేయాలన్నారు.స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక అధికారిబొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారి వీరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుల శుభ్రత పనులను పర్యవేక్షించారు. పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ , మేనేజర్ మల్లికార్జున స్వామి , ఆర్ వో నరసింహులు , డిప్యూటీ ఈఈ సత్యనారాయణ , ఏఈ కిష్టయ్య , అకౌంటెంట్ శ్రీకాంత్ , డిఎంసి మల్లేశ్వరి , వార్డు ఆఫీసర్లు , బిల్ కలెక్టర్లు వర్క్ ఇన్స్పెక్టర్లు , ఆర్పీలు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం 2025లో భాగంగా శుక్రవారం నాడు సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని పురాతన దేవాలయం శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో ఓబీసీ మోర్చా పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి, అధ్యక్షతన ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవపక్షంలో భాగంగా పట్టణంలోని స్థానిక శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో ఉండాలని అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసెలా చేసిన కలియుగ కారణజన్ముడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొన్నె రాజశేఖర్ రెడ్డి, చిలువేరు జనార్ధన్, తోకల లక్ష్మీ, నరసింహారెడ్డి, దూబకుంట నరేష్, గిరిపల్లి వెంకట్ గౌడ్, అభి, నాగులపల్లి పవన్ కుమార్, రెక్సి గౌడ్, బండారి సంతోష్, దేవేందర్ చౌదరి, మహిళా మోర్చా నాయకురాలు ఆలేటి సుమతి, మంతూరి మమత, చింత సరిత తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ఉపాధ్యాయుడు సన్మానం

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో రావెల్లి యూ పీ ఎస్ పాఠశాలలో శుక్రవారం సన్మాన కార్యక్రమం కి ముఖ్య అతిథిగా ఎంఈఓ సత్యనారాయణ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు. యూ పి ఎస్ రావెల్లి లో గణితం స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన శ్రీనివాస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్ పై వెళ్లారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ కు చేసిన సన్మాన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర జరిగిన కార్యక్రమం లో శ్రీనివాస్ ను మెమెంటో, శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, యాదగిరి, రూప, సంధ్యారాణి, విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రారెడ్డి పాల్గొన్నారు,

# తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీ రామరక్ష

**బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన కాంగ్రెస్ నాయకులు**

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి**



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష అని రాష్ట్రం కేవలం కేసీఆర్ వల్లనే అభివృధ్ధి చెందిందని స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రాజీనామా చేసి బిఅర్ఎస్ పార్టీలోకి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో శుక్రవారం నాడు నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో దాదాపు నలభై మంది కార్యకర్తలు చేరడం జరిగింది. పార్టీ లోకి చేరిన ప్రతీ కార్యకర్తకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నందువలన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందనీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కార్యకర్తలు శంకరయ్య , లక్ష్మయ్య , వెంకటేశం, కిష్టయ్య, సాధకలి, నర్సింలు, రవి , విట్టల్ , దుర్గయ్య లతో పాటు మరో 30 మంది చేరిన కార్యకర్తలు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం కేవలం కేసిర్ వల్లనే అభివృధి చెందిందని బిఆర్ఎస్ హయాములో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమై ప్రజలను మోసం చేస్తుందని ద్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు సారా రామాగౌడ్, యూత్ అధ్యక్షులు సందీప్ కుమార్, ఎంపీటీసీ జ్యోతి రాజు , సర్పంచ్ లు సత్యం, శివరాజు, రంగయ్య , సాయ గౌడ్, దేవులపల్లి గ్రామ అధ్యక్షులు యండి యాదుల్, గ్రామ ఉపాధ్యక్షులు సంజీవులు, ప్రభాకర్, కార్యకర్తలు మహబూబ్, మహేష్ శ్రీనివాస్, దశరథ, లింగం, కిష్టయ్య , సామెల్, పోచ గౌడ్, లక్ష్మయ్య, నవీన్ , మల్లేష్ , అంజా గౌడ్, అజ్ అశోక్ గౌడ్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందీ నేర్చుకుంటే దేశమంతా తిరగచ్చు

**పాపన్నపేట మేజర్ న్యూస్:**




హిందీ భాష నేర్చుకుంటే దేశంలో ఏ మూలకైనా వెళ్లొచ్చని పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ వెల్లడించారు. శుక్రవారం పాపన్నపేట హిందీ ఉపాధ్యాయులు నింగప్ప, రియాజ్ ఆధ్వర్యంలో హిందీ దివస్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆటల , పాటల పోటీలతోపాటు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా మల్లంపేట గ్రామానికి చెందిన సాయినాథ్రావు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఇందులో భాగంగా హిందీ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజా గౌడ్, ప్రవీణ్ ,నాగరాజు, యాదయ్య వేణుగోపాల్ రెడ్డి, మోహన్ రావు, కృష్ణ కాంత్, నర్సింలు, శ్రీహరి , రవికాంత్, పిడి రమేష్, సుభాష్, విశ్వనాథ్, జాకీర, పద్మ లక్ష్మీ రజిత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.